www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 8 డిసెంబర్ 2024

మంత్రిచే 'దేవగుడి' షూటింగ్ ప్రారంభం

ప్రజాశక్తి - రాయచోటి

పట్టణంలోని చిత్తూరు బైపాస్ రోడ్డు పంజాబీ దాబాలో దేవగుడి సినిమా షూటింగును శనివారం రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్‌రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేవగుడి సినిమా చిత్రీకరణ అత్యంత వేగంగా పూర్తి చేసుకుని సినిమా విజయవంతంగా ప్రేక్షకుల ముందుకు రావాలన్నారు. ఈ సినిమాలో హీరో అభినవ్, హీరోయిన్ అనుశ్రీ ల కాంబినేషన్ చూపరులను ఆకట్టుకునే విధంగా ఉందని చెప్పారు. కార్యక్రమంలో సినీ నటుడు రఘుబాబుతోపాటు పలువురు నటులు, టెక్నీషియన్లు పాల్గొన్నారు.

సినిమా షూటింగ్ ప్రారంభిస్తున్న మంత్రి

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి

విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని రాయుడు కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, చెన్నముక్కపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఆయా కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవించి మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ప్రభుత్వం టీచర్స్, పేరెంట్స్ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసిందన్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారాలోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నేడు పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని చెప్పారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం, బట్టలు, పుస్తకాలు, నాణ్యమైన విద్య అందించి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం కల్పించే ఈ అవకాశాలన్నీ విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధ్యాతనిస్తుందని, విద్యార్థులు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తుందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాబోయే ఐదు సంవత్సరాలలో భారత దేశంలోనే మన రాష్ట్రం విద్యాభివృద్ధిలో నెంబర్ వన్ స్థాయికి ఎదిగే విధంగా రాష్ట్రాన్ని విద్య హబ్‌గా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ఆర్‌డిఒ శ్రీనివాస్, టిడిపి నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, విద్యార్థుల, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాణం చేస్తున్న మంత్రి, జెసి, ఉపాధ్యాయులు

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

చిన్నమండెం : ప్రజాదర్బార్ కార్యక్రమంలో ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మండలం బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కొంతమంది బడా నాయకులు పేదల భూములు తీసుకొని చాలా అన్యాయం చేశారని నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పేదల భూములు తిరిగి వారికి ఇప్పించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజాదర్బార్ కార్యక్రమంలో నూటికి 90 శాతానికి పైగా భూ సమస్యలే వస్తున్నాయని రెవెన్యూ అధికారులు భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. రాబోయే రోజులలో జిల్లాలో భూ సమస్యలతో ఎవరు బాధపడకూడదని తెలిపారు.

మతసామరస్యం వర్ధిల్లాలి

భారత రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో నిరసన

అంబేద్కర్ చిత్రపటం వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

మతోన్మాదం నశించాలని, మత సామరస్యం వర్ధిల్లాలని సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. రాజ్యంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయాల సముదాయ పరిధిలోని అంబేద్కర్ చిత్రపటం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశం భిన్నత్వంలో ఏకాత్వానికి ప్రతీక అని ప్రపంచం లోనే గొప్పగా రాసుకున్న రాజ్యాంగ పరిపాలనలో మతోన్మాదానికి చోటు లేదని చెప్పారు. అలా చేసిన వారిని కఠినంగా శిక్షించాలని తెలిపారు. ప్రశాంతమైన అన్నమయ్య జిల్లా రాయచోటిలో గురు, శుక్ర వారాల్లో జరిగిన ఘటన దురదృష్టం అన్నారు. ఈ ఘటనలో ఎంతటి వారైనా వదిలిపెట్టకూడదని, కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. హిందూ, ముస్లిం, క్రిష్టియన్ అన్ని మతాలకు సర్వహక్కులు కల్పించాలని కోరారు. మతం వ్యక్తిగతం అని అన్ని మతాలకన్నా మానవత్వం గొప్పదని తెలిపారు. అందరూ పరమత సహనం కలిగి నప్పుడు భావోద్వాగాలకు అవకాశం ఉండదని, ప్రభుత్వాలు, పాలకులు ఆ దిశగా ప్రతి నెల పీస్ కమిటీ సమావేశాలు నిర్వహించి ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. దానికి సిపిఎం ముందుంటదని తెలిపారు. మాదిగ దండోరా రాష్ట్ర కో- కన్వీనర్ యస్. రామాంజనేయులు మాట్లాడుతూ మత నమ్మకాలు వేర్వేరుగా ఉన్నా ఆకలి సమస్య మతంతో ముడిపడింది కాదని, నిరుద్యోగానికి, పేదరికానికి మతంతో నిమిత్తం లేదన్నారు. భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర కార్యదర్శి పల్లం తాతయ్య మాట్లాడుతూ మనుషులు ఆచరణ ద్వారా తమ సమస్యలకు తామే పరిష్కారం కనుగొంటారని, కరోనా వ్యాక్సిన్ మానవులే కనుక్కొన్నారని మతం కాదని స్పష్టంచేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు, కెవిపిఎస్ జిల్లా కో-కన్వీనర్ డి.సి. వెంకటయ్య, సిఐటియు నాయకులు మాధవయ్య, రెడ్డెయ్య, నాగార్జున, శివ, వెంకటరమణ పాల్గొన్నారు.

సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌కు జలహారతి ఇస్తున్న ఎమ్మెల్యే నల్లారి

తాగు, సాగునీరు అందివ్వడమే లక్ష్యం :'నల్లారి'

ప్రజాశక్తి-పీలేరు

పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు, రైతులకు తాగు, సాగు నీరు అందివ్వడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే సొంత నిధులతో చేపట్టిన సప్లై ఛానల్స్ మరమ్మతులు చేయించిన ఫతంగా పీలేరు పరిసర ప్రాంతాల్లోని కొన్ని చెరువులు జలకళను సంతరించు కుంటున్నాయి. గార్గేయ నది నీటితో పీలేరు మండలం, కొత్తపల్లి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు, దొడ్డిపల్లి చెరువులు నీటితో నిండుతున్నాయి. 2019లో కురిసిన భారీ వర్షాల్లో ఈ రెండు చెరువుల సప్లై చానల్స్ దెబ్బతిన్నాయి. దీంతో టిడిపి నాయకులు యల్లెల రెడ్డప్ప రెడ్డి ద్వారా ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ చూపి తన సొంత నిధులతో సప్లై చానల్స్ కు మరమ్మతులు చేయించారు. ఇటీవల తుపాను కారణంగా కురిసిన వర్షాలకు గార్గేయ ప్రాజెక్టు మొరవ సాగుతోంది. ఆ నీరు వృధాగా నదిలో పోకుండా మిగులు జలాలను పిల్ల కాలువల ద్వారా చెరువులకు మళ్ళించారు. దీంతో పీలేరు పరిధిలోని కొన్ని చెరువులు జలకలను సంతరించుకున్నాయి. శనివారం ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి కొత్తపల్లి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ దగ్గరకు చేరుకుని, గంగాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం టిడిపి కార్యకర్తలతో కలిసి జల హారతి పట్టారు. కార్యక్రమంలో యల్లెల రెడ్డప్పరెడ్డిని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు.

డ్రగ్స్‌తో చితికిపోతున్న చిన్నారులు

ప్రజాశక్తి- కలకడ : డ్రగ్స్‌కు అలవాటు పడి చిన్నారుల జీవితాలు చితికి పోతున్నాయని, వాటికి దూరంగా ఉండాలని హెడ్ కానిస్టేబుల్ రమేష్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (తెలుగు)లో డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ అలవాటు పడి విద్యార్థి దశ నుండి భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, వాటికి దూరంగా ఉండి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలా విద్యను అభ్యసించి మంచి ప్రయోజకులు కావాలని సూచించామన్నారు. అమ్మాయిలను ఏడిపించడం, వారిపై దురుసుగా ప్రవర్తించడం, వారి పట్ల అమర్యాదంగా ప్రవర్తించడం వంటి పనులు చేసినచో వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థి దశలో అలాంటి పనులు చేసినచో వారికి భవిష్యత్ కుంటుపడుతుందని ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి పేర్కొన్నారు. అనంతరం డ్రగ్స్ గురించి తెలియజేసే కరపత్రాలను వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్ రియాజ్ భాషా, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అధికారులు

10న ఉద్యోగ మేళా

ప్రజాశక్తి - రాయచోటి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎపి స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషణ్, సీడాప్, జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని రాయచోటి, తంబళ్లపల్లెలో ఉద్యోగామేళా ఈనెల 10న నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి దాసరి నాగార్జున ఒక ప్రకటనలో తెలిపారు. రాయచోటి గవెర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో, 13న తంబాలపల్లి గవెర్నమెంట్ ఐటిఐ కళాశాలలో నిర్వహిస్తున్నారు. ఉద్యోగమేళాలో అల్ డిక్సన్, టాటా కాపిటల్, నవ భరత్ ఫెర్టిలైజర్, అమర రాజ గ్రూప్స్, ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. ఆసక్తి గల్ల యువకులు ఉద్యోగామెళను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

రేపు ప్రజాదర్బార్

ప్రజాశక్తి-రామాపురం : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఈనెల 9న ఉదయం 9 గంటల నుంచి 2 గంటల వరకు ప్రజాదర్బార్ నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ జాషువా పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజాదర్బార్ కార్యక్రమానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి హాజరవుతారన్నారు. మండలంలోని అన్ని శాఖాధికారులు, 13 పంచాయతీల సచివాలయ కార్యదర్శులు, విఆర్ఒ తప్పక హాజరుకావాలని ఆయన కోరారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎస్‌సి హాస్టల్‌కు నిధులు మంజూరు

ప్రజాశక్తి-సుండుపల్లి

మండలంలోని జికె రాచపల్లి ఎస్‌సి హాస్టల్‌కు రూ. కోట నిధులు మంజూరైనట్లు రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి శనివారం కలెక్టరేట్‌లో హాస్టల్ వార్డెన్లు కలిసినప్పుడు సుండుపల్లి ఎస్‌సి హాస్టల్ వార్డెన్ పి. రెడ్డయ్య తెలిపారు. చాలా కాలం నుంచి మరమ్మతులు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల కోసం సరైన వసతులు ఉండాలనే ఉద్దేశంలో రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌సి హాటళ్లకు నిధులు మంజూరు చేయడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, హాస్టల్ వార్డెన్ మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యుత్ సంస్థల ప్రయివేటీకరణ ఆపాలి

- భోజన విరామ సమయంలో ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఉత్తరప్రదేశ్, చండీగఢ్ రాష్ట్రాలలో విద్యుత్ సంస్థల ప్రయివేటీకరణను ఆపాలని యుఇఇయు డివిజన్ నాయకులు డిమాండ్ చేశారు. భోజన విరామ సమయంలో డివిజన్ కార్యాలయం ఎదుట విద్యుత్ ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలను ప్రయివేటు వారికి అప్పగించాలన్న ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఆయా రాష్ట్రాల్లో విద్యుత్ ఉద్యోగులు చేస్తున్న ఆందోళనకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రయివేటీకరణ వల్ల ప్రజలకు తీవ్ర నష్టం కలుగుతుందని తెలిపారు. ఎమర్జెన్సీ అయిన విద్యుత్ రంగాన్ని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థలో నష్టాలకు విద్యుత్ ఉద్యోగులు ఏమాత్రం కారణం కాదని చెప్పారు. నష్టాలకు ప్రభుత్వమే కారణమని పేర్కొన్నారు. విద్యుత్ సంస్థలలో ప్రయివేటీకరణ జరిగితే, కాంటాక్ట్ కార్మికులు వెంటనే ఉద్యోగం నుంచి వెళ్లి పోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కొత్త జిల్లాలకు పోస్టు మంజూరు చేయకుండా ఉద్యోగులను, ఎంఆర్‌పి కార్మికులను, కంప్యూటర్ ఆపరేటర్లను తగ్గించి పనిప్రారంభించే ప్రయత్నం చేస్తారని తెలిపారు. పెన్షన్ పొందుతున్న ఉద్యోగులకు పెన్షన్ భద్రత ఉండదని, పనిచేస్తున్న ఉద్యోగులు ఉన్న హక్కులు కోల్పోయే పరిస్థితి వస్తుందని తెలిపారు. విద్యుత్ సంస్థలో రెండు రకాల సర్వీస్ రెగ్యులేషన్స్ అమలు చేస్తున్నారని వాపోయారు. నేషనల్ కో-ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ అండ్ ఇంజినీర్స్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సంస్థలలో నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. విద్యుత్ రంగాన్ని కాపాడుకునే దానికి విద్యుత్ ఉద్యోగులందరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నిరసన కార్యక్రమంలో యుఇఇయు నాయకులు శ్రీహరి, ఎస్.హరిధర్ కుమార్, రమేష్, రాజేష్, అల్లా హుస్సేన్, నారాయణస్వామి, మల్లిఖార్జున, సందీప్ రెడ్డి, సురేష్, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న విద్యుత్ ఉద్యోగులు

'హిందూ ముస్లింలు సోదర భావంతో మెలగాలి'

పీస్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి/రాయచోటి టౌన్

పట్టణంలో హిందూ ముస్లిములు సోదర భావంతో మెలిగి ఎటువంటి గొడవలకు చోటు ఇవ్వరాదని రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మంత్రి, ఎస్‌పి, జెసి ఆదర్శ్ రాజేంద్రన్ ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాయచోటి పట్టణంలో మూడు రోజుల నుంచి చోటు చేసుకుంటున్న గొడవలను దృష్టిలో ఉంచుకొని హిందూ ముస్లిం సోదరులతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. హిందూ ముస్లిములు ఒకరినొకరు సోదర భావంతో మెలగాలని, ఎలాంటి నిబంధనల ప్రకారం నడుచుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుత సమాజ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రాబోయే రోజులలో ఎవరికి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు జిల్లా అధికార యంత్రాంగం తరపున గట్టి చర్యలు తీసుంటామన్నారు. ఇందుకు సంబంధించి నాలుగైదు రోజుల తర్వాత రెండు వర్గాల మత పెద్దలను పిలిపించి మరొక పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. సమావేశంలో ఇకనుంచి పట్టణంలో ఎటువంటి గొడవలకు తాగు లేకుండా శాశ్విత పరిష్కారం చూపుతామన్నారు. ఎస్‌పి మాట్లాడుతూ పట్టణంలో ఎటువంటి గొడవలు జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలో కొంతమంది ఆకతాయిలు గొడవలు సృష్టిస్తున్నారని, అలాంటి వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు. ఇక నుంచి రాత్రి 10:30 గంటల తర్వాత అత్యవసర పరిస్థితులలో తప్ప అనవసరంగా ఎవరు బయట తిరగకూడదన్నారు. రాయచోటి పట్టణం ప్రశాంత వాతావరణంలో ఉండేందుకు సిసి కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టామని తెలిపారు. పట్టణంలో ఎటువంటి చిన్న సమస్యలు కూడా తలెత్తకుండా ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఉండేందుకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో డిఆర్ఒ మధుసూదన్ రావు, ఆర్‌డిఒ శ్రీనివాస్, తహశీల్దార్ పుల్లారెడ్డి, మున్సిపల్ కమిషనర్ వాసు బాబు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వం అనేది ఒక ప్రక్రియ : జడ్జి

ప్రజాశక్తి - నందలూరు

మధ్యవర్తిత్వం అనేది ఒక ప్రక్రియ, ఇది వివాదాలను పరిష్కరిస్తున్న మంచి పద్ధతి, ఇది ఖర్చు, సమయాన్ని ఆదా చేస్తుందని మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్‌పర్సన్, జడ్జి నందిని పేర్కొన్నారు. స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో నందలూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులకు మధ్యవర్తిత్వం అనే అంశంపై సెన్సిటైజేషన్ ప్రోగ్రామ్‌ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి నందిని మాట్లాడుతూ విభాగం 89 సిపిసి, ఆర్డర్ 1 రూల్ 10. ప్రత్యామ్నాయ వివాదం స్పష్టత, మధ్యవర్తిత్వ నియమాలు 2017, సుప్రీం కోర్ట్ మధ్యవర్తిత్వం రాజీనామా, ప్రాజెక్ట్ కమిటీ నిబంధనలు 2015, మధ్యవర్తిత్వ చట్టం 2023, సెక్షన్ 89 ఆర్డర్స్ ఎక్స్ ఎల్‌ఎ, 1 సి, 1 డి, ఎక్స్ ఎక్స్ ఎక్స్ - ఏ యొక్క సివిల్ ప్రొడక్షన్ కోడ్ 1908, మధ్యవర్తిత్వం, రాజీ చట్టం 1996 స్థాపనలను చేయడానికి నిబంధనలను చేస్తుందని పేర్కొన్నారు. మీడియేషన్ యాక్ట్ 2023, సెక్షన్.6, 320 సిఆర్‌పిసి, మొదలగు అంశాలను వివరించారు. ప్రతి ఒక్కరూ చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఎ.వి.సుబ్రహ్మణ్యం, దాసరి నరసింహులు, షేక్ మహమ్మద్ అలీ, సుబ్బరామయ్య, షమీ ఉల్లా ఖాన్, జానకిరామయ్య, శివారెడ్డి, ఆసియా, హెచ్.ఆనంద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్జి నందిని

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి నరసింహ అన్నారు. జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు జిల్లా మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరసింహ, ఉపాధ్యాయులు చెంగల్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మొదటి మహాసభ 55 సంవత్సరాల తర్వాత డిసెంబర్ 21, 22న మదనపల్లి పట్టణంలో నిర్వహించబోతున్నామని తెలిపారు. ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్ కోసం అధ్యయన పోరాటం నినాదంతో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలను విద్యార్థుల పక్షాన నిలబడిన అలుపెరగని పోరాటాలు చేస్తుందని అందరికీ నాణ్యమైన విద్యను అందుబాటులో తీసుకొని రావాలని అనేక పోరాటాలు చేస్తుందని తెలిపారు. కరపత్రాలు ఆవిష్కరణలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ జిల్లా నాయకుడు మదన్ మోహన్ రెడ్డి,రైల్వే కోడూరు మండల అధ్యక్ష కార్యదర్శులు దీవిన్,లతీఫ్, ఉపాధ్యక్షులు ఆదర్శ్, నవదీప్, వీరేంద్ర కుమార్, గర్ల్స్ కన్వీనర్ దీపిక, స్వరూప, నేహా పాల్గొన్నారు.

'బిసిల అభ్యున్నతికి ఎమ్మెల్యే కృషి అమోఘం'

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

బిసిల అభ్యున్నతికి ఎమ్మెల్యే షాజహాన్ బాష చేస్తున్న కృషి ఎనలేనిదని బిసి సంఘం నేతలు వ్యాఖ్యానించారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ సుందరీకరణకు నిధులు కేటాయించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు కృతజ్ఞతలు తెలుపుతూ శనివారం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నియోజకవర్గ బిసి నాయకులు బెల్లె రెడ్డిప్రసాద్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించి నియోజకవర్గం బిసిల ఐక్యతనుచాటారు. మదనపల్లి పట్టణం టమోటా మార్కెట్ యాడ్ వద్ద ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహం సుందరీకరణ పనులు చేసేందుకు పూలే జయంతి సందర్భంగా హామీ ఇచ్చిన ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీల ఆరాధ్య దైవం బీసీల ఉనికిని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు కొనసాగిస్తూ పాలన అందిస్తున్న ఎమ్మెల్యేకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేని వైసిపి కోవర్టులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తీరు మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కొక తప్పదని కురవ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లె రెడ్డి ప్రసాద్ హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పక్షాన పోరాడుతున్న ఎమ్మెల్యే మీద బురద చల్లేందుకు ప్రయత్నిస్తున్న వైసిపి నాయకులు తమ తీరును మార్చుకోవాలన్నారు. ఎమ్మెల్యే మీద దుష్ప్రచారం ఆపాలన్నారు. లేనిపక్షంలో బిసిల అగ్రహావేశాలకు గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో నీలకంఠ, మోడెం సిద్ధప్ప, కమలామర్రి కృష్ణ, వేంపల్లి సోమశేఖర్ నాయుడు, నిమ్మనపల్లి మాజీ ఎంపీపీ మేసా రామకృష్ణ, తవళం రాజన్న, ముసలికుంట నాగయ్య, దుబ్బిగాళ్ల భాస్కర్, బీదం గురునాథ్ యాదవ్, నాయిబ్రాహ్మణ సంఘం ప్రభాకర్, తమ్మిశెట్టి రామకృష్ణ, కప్పల శ్రీరాములు, శంకర, పులి మహాలక్ష్మి, కోన భాస్కర్, పులి శ్రీనివాసులు, రామిరెడ్డి, శ్యామలమ్మ, అంశెట్టిపల్లి రాజన్న, శంకర్ నాయుడు, రఘుపతి నాయుడు, చిన్న రెడ్డప్ప, తలకాయల శీన, జెసిబి ఈశ్వర్ నాయుడు, ప్రభాకర్ నాయుడు, మేస్త్రి శీన, బండి అమర, విజయమ్మ, నాగమణి, పెద్దసంఖ్యలో బిసి సంఘాల ప్రతినిధులు, తెలుగుదేశం అభిమానులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న బిసి నాయకులు

పిడికిలి

ప్రజా'దృష్టి'

జిల్లాలో ఉక్కు ఉద్యమ సెగ రాజుకుంటోంది. ఇటీవల పార్లమెంట్‌లో జనసేన ఎంపీ కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని హామీపై వేసిన ప్రశ్నకు నిర్లక్ష్యపు సమాధానం రావడం ఆందోళన కలిగించింది. జిల్లాలోని డివైఎఫ్ఐ, ఉక్కు సాధన కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు, ప్రెస్‌మీట్లను కలకలం రేగింది. కేంద్రంలోని ఎన్‌డిఎ 20 ఏళ్ల అనుభవాల్ని పరిశీలిస్తే రాజకీయ ప్రయోజనాలే పరమావధిగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు స్పష్టంగా అర్థమవుతోంది. ఏ రాష్ట్రంలో ఎన్నికలు ఉంటే, ఆ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులు చేయడం దగ్గర నుంచి అదనపు ప్రయోజనాలు నెరవేస్తామని హామీ ఇవ్వడం ఎన్నికల ప్రయోజనాల అనంతరం నిమ్మకుండిపోవడం పరిపాటిగా మారింది. ఇందుకు ఉదాహరణగా వాల్తేరు రైల్వే డివిజన్ దగ్గర నుంచి తుంగభద్ర ఎగువ భాగంలోని ఇరిగేషన్ ప్రాజెక్టు వరకు ఇటువంటి రాజకీయ ప్రయోజనాల ఆధారంగా తీసుకున్నవే కావడం గమనార్హం. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన హామీని నీరుగార్చడం పార్లమెంటరీ వ్యవస్థకే సిగ్గుచేటనే సంగతిని విస్మరించడం దురదృష్టకరం. ప్రతిపక్ష ఇండియా తాము అధికారంలోకి వస్తే కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని ప్రకటిస్తుండగా, అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమిలో ప్రధానపార్టీ బిజెపి మోకాల డ్డుతుండడం ఆందోళనకరం. రాష్ట్రంలోని ఎన్డీయే కూటమి పార్టీలైన టిడిపి, జనసేన పార్టీ నాయకత్వాలు మిన్నకుండిపోవడం విస్మ యాన్ని కలిగిస్తోంది. జిల్లాలోని జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని జిల్లా ప్రజానీకం కోరుతోంది. ఇటువంటి అసెంబ్లీ స్థానానికి కూటమి తరుపున బిజెపికి కేటాయించడం, బిజెపి అభ్యర్థిని గెలిపించినప్పటికీ ప్రయోజనం లేకుండాపోయింది. ప్రజాకాంక్షలను బిజెపి నిర్లక్ష్యం చేయడంలోని పరస్పరం పోటీపడుతోందనే చెప్పాలి. ఇటువంటి రాజకీయ పార్టీలను ఆదరిస్తే జాతి భవిష్యత్ ఎలా ఉంటుందో ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందనడంలో సందేహం లేదు. జిల్లాలో ఐరన్‌ఓర్, డోలమైట్, నికెల్, సున్నపురాయి నిల్వలు పుష్కలముగా కలిగిన ప్రాంతంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయడానికి ఫీజుబులిటీ పేరుతో నాటకాలు ఆడడం హాస్యాస్పదం. దేశంలో ఉక్కు పరిశ్రమలు ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో ఎటువంటి ముడిసరుకు లేదు. అక్కడ ఫీజుబులిటీ ఉన్నది. ఇక్కడ లేకపోవడంలో ఆంతర్యమేమిటో తెలియడం లేదు. ఐరన్ ఓబర్ 75, 70, 45 శాతం గ్రేడ్లతో కూడిన ఐరన్‌ఓర్, ఇతర ముడిసరకులు కలిగిన ప్రాంతంలో ఏర్పాటు చేయకపోవడం విస్మయాన్ని కలిగిస్తోంది. ఇక్కడి నుంచి 150 కి.మీ పరిధిలో ఎయిర్, రైల్వే, పోర్టు లింకుతో కూడిన మౌలిక వసతులు కలిగి ఉన్నప్పటికీ రాజకీయ చిత్తశుద్ధి లేకపోవడం జాతికి చేసుకున్న దురదృష్టకరం. రాయలసీమ సరిహద్దు ప్రాంతమైన బళ్లారి, అనంతపురం సరిహద్దు ప్రాంతంలోని ఓబులాపురం మైన్స్ వంటి నాణ్యమైన మైన్స్ అందుబాటులో ఉన్నప్పటికీ పాలకుల్లో దూరదృష్టి లోపించడం రాష్ట్రానికి, దేశంలోనే వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమకు శాపంగా మారింది. ఇటువంటి రాజకీయ విధానాలను తిరగొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందిస్తున్న దాత

విద్యార్థి వైద్యానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

ఎస్‌వి జూనియర్ కళాశాల ఎంపిసి ద్వితీయ సంవత్సరం విద్యార్థి సంకేపల్లి కుషాల్ రాజు ప్రమాదం జరిగి వేలూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అతనికి ఎస్‌వి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అల్లాడ ఖుంతం, ధరణి స్కూల్ కరస్పాండెంట్, టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి, కాలేజీ వారు కలిసి రూ.86,700 వారి బంధువులు వెంకట దీపక్‌కి అందజేశారు.

సభలు, సమావేశాలకు అనుమతి తప్పనిసరి : డిఎస్‌పి

ప్రజాశక్తి – రాయచోటి టౌన్

సభలు, సమావేశాలు ర్యాలీలు నిరసన కార్యక్రమాల కోసం పోలీసు అనుమతి తప్పనిసరిగా ఉండాలని శనివారం రాయచోటి డిఎస్‌పి ఎం.ఆర్.కృష్ణమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. రాయచోటి పోలీసు సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని తెలిపారు. ఈ నెల 8వ తేదీ నుండి డిసెంబర్ 31వ తేదీ వరకు ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు చేపట్టాలంటే 24 గంటల ముందు లిఖితపూర్వకంగా పోలీస్ వారి నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు. అనుమతి లేకుండా ఇలాంటి సమావేశాలు నిర్వహించిన చట్టపరమైన చర్యలకు బాధ్యులు అవుతారన్నారు.

బోరును ప్రారంభిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి – చిన్నమండెం

రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం చిన్నమండెం మండలం, కమ్మ పల్లె, చిన్నర్సుపల్లెలో నూతన బోరుకు మోటర్ బిగించి గ్రామానికి నీటి సరఫరాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలలో ఇప్పటికే బోర్లు వేసి గ్రామాలకు నీటి సరఫరా చేయడం జరిగిందని ప్రాధాన్యత క్రమంలో అన్ని గ్రామాలలో బోర్లు వేసి నీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి నూతన మోటార్ స్విచ్ ఆన్ చేసి గ్రామానికి నీరు వదిలారు. గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి కుటుంబానికి న్యాయం చేయండి

ప్రజాశక్తి- కడప అర్బన్

రాయచోటి మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల కొత్తపల్లిలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్‌గా పని చేస్తూ ఇటీవల తరగతి గదిలోనే కుప్పకూలి పిల్లల చేత దాడికి గురై మరణించిన ఉపాధ్యాయుడు కుటుంబానికి న్యాయం చేయాలని ఎపి ఎన్‌జిఒ సంఘం జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు కోరారు. శనివారం ఎన్‌జిఒ హోంలో మీడియాతో మాట్లాడారు. ఎవరైతే ఈ ఘటనలో భాగస్వాములు ఉన్నారో వారిపై కఠిన శిక్ష విధించేలాగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి దుర్ఘటన ఇంతవరకు దేశంలోనే ఎక్కడ చోటు చేసుకోలేదని చెప్పారు. ఇది మన రాష్ట్రంలో జరగడం చాలా బాధాకరమని తెలిపారు. కడప వచ్చిన ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసి న్యాయం చేయమని కోరామన్నారు. సమావేశంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ టి. తమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు ఎం. బాలపుల్లయ్య, నగర అధ్యక్షులు కె. చిన్నయ్య, కార్యదర్శి పి. శ్రీధర్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ జె. శ్రీనివాసన్, కోశాధికారి జె.వి. నాగార్జున, ఉపాధ్యక్షులు డి. పద్మనాభం, క్లాస్ ఫోర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటమయ్య, జానకి పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న సభ్యులు

నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : నిరాశ్రయులు, అభాగ్యులకు హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. మదనపల్లి ఆర్టీసీ బస్టాండ్, బెంగళూరు బస్టాండ్, ప్రార్థన మందిరాల వద్ద చలికి వణుకుతూ పడుకున్న అభాగ్యుల కోసం మేమున్నామంటూ హెల్పింగ్ మైండ్స్ ముందుకొచ్చింది. పట్టణానికి చెందిన లీలా మేడం తండ్రి ఎం.ఎన్.వి వల్లభేశ్వర్ జ్ఞాపకర్థంగా మనవరాల్లు రావూరి స్వాతి దీపిక అండ్ రావూరి దివ్య కాంతి ఈ కార్యక్రమానికి సహకారం అందించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ పలు సేవా కార్యక్రమాలు చేపడుతూనే గత 9 ఏళ్లుగా చలికాలంలో అభాగ్యులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది రావూరి దీపిక, రావూరి దివ్య కాంతి తమ తాత ఎం.ఎన్.వి వల్లభేశ్వర్ జ్ఞాపకర్థంగా సహకారం అందించడం పలువురికి స్ఫూర్తి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు కిరణ్, హనీఫ్, పవన్, మన్సూర్, ఉస్మాన్, రెడ్డి చరణ్, తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్‌ఐటి సెక్యూరిటీ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - వేంపల్లె : ట్రిపుల్‌ఐటిలో పనిచేస్తున్న సెక్యూరిటీ సమస్యలను పరిష్కరించాలని ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు నాగసుబ్బారెడ్డి కోరారు. శనివారం ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటి డైరెక్టర్ కుమార స్వామి గుప్తా, పరిపాలన అధికారి డాక్టర్ రవికుమార్ రెడ్డికి వినతి అందజేశారు. మహిళా సెక్యూరిటీ గార్డులకు రాజీవ్ మెయిన్ గేటు పాయింట్ వద్ద బాత్రూంలు నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కెసి బాదుల్లా, అధ్యక్ష కార్యదర్శులు రామసుబ్బారెడ్డి, బాబ్‌జాన్ పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థ అస్తవ్యస్తం

ప్రజాశక్తి - వేంపల్లె : రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. శనివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపి పాలనలో కొన్ని విద్యాలయాలు మద్యం షాపులు, గంజాయి నిలయాలు, డ్రగ్స్ కేంద్రాలు, అసాంఘిక శక్తుల అడ్డాలుగా తయారయ్యాయని తెలిపారు. దుష్ట సంస్కృతి టిడిపి కూటమి పాలనలో కూడా అదే కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో టీచర్లు అంటే విద్యార్థులు భయపడేవారు.. గౌరవించే వారని తెలిపారు.

సమాజాభివృద్ధికి విద్యే మూలం : ఎమ్మెల్యే

విద్యార్థులతో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

ప్రజాశక్తి – రామసముద్రం

సమాజాభివృద్ధికి విద్యే మూలమని ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు. శనివారం మండలంలోని ఎపి మోడల్ పాఠశాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మెగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అలవర్చుకున్నప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకో గలరన్నారు. చిన్నప్పటి నుంచి క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన జరగాలని, అప్పుడే విద్యార్థులకు జ్ఞానాభివృద్ధి పెంపొంది, సమాజాభివృద్ధికి పాటుప డగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా సమాజాభివ ృద్ధికి పాటు పడడమే కాకుండా భవిష్యత్ తరాలకు దిక్సూచిగా నిలవచ్చున్నారు. విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధ్యాతనిస్తుందని, విద్యార్థులు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తుందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరిం చాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి ఉత్తమ శిక్షణ అందించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మునిస్వామి నాయక్, పాఠశాల కమిటీ సభ్యులు బాలాజీ, టిడిపి మండల అధ్యక్షులు విజయ్ కునర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు కృష్ణంరాజు, బందెల శివ, చిన్నూ స్వామి పాల్గొన్నారు. **ములకలచెరువు :** మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ హరి నారాయణ, డాక్టర్ జాహ్నవిరెడ్డి, ఎస్ఐ నరసింహులు, జనసేన నాయకులు పోతుల సాయినాథ్, పారిశ్రామికవేత్త గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు. **నందలూరు:** మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఇఒ నాగయ్య, ప్రధానోపాధ్యాయులు ఖాదర్‌బాషా, అనంతకృష్ణ, ఉపాధ్యాయులు నాగేంద్రప్రసాద్,ప్రసాదరావు, శిల్పి ఆనందాచారి, గంగనపల్లి వెంకటరమణ, బోగా వెంకటసుబ్బయ్య, తులసీ స్వర్ణలత పాల్గొన్నారు. **నల్లతిమ్మాయపల్లి జడ్‌పి హైస్కూల్లో** నిర్వహించిన కార్యక్రమంలో తల్లిదండ్రులకు రంగోలి పోటీలు, టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి ప్రధానోపాధ్యాయులు రమణమ్మ, పాఠశాల కమిటీ చైర్మన్

బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయుడు చంద్రశేఖర్

చంగయ్య చేతుల మీదుగా బహుమతులు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ శిరీష, గీతా నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు ఎం.చంద్రశేఖర్, ఈశ్వరయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. **ఆడపూరులోని అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో** నిర్వహించిన కార్యక్రమంలో ఎంఇఒ గంగయ్య, ప్రిన్సిపల్ హైమావతి, టిడిపి జిల్లా మహిళా ఉపాధ్యక్షులు దాసరిరాజు వాణి, పాఠశాల చైర్మన్ మురళి, డాక్టర్ కార్తీక్ విశ్వనాథ్, ఎఎస్ఐ శంకర్ నాయక్ పాల్గొన్నారు. **నిమ్మనపల్లె:**మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎంఇఒ పద్మావతి, జడ్పీ హైస్కూల్ (తెలుగు) హెచ్ఎం అంజాద్‌అలీఖాన్ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ కృష్ణయ్య, వైస్ చైర్మన్ రెడ్డిశిల్ప, సర్పంచ్ పాపులమ్మ మల్లప్ప, డాక్టర్ ప్రత్యూష పాల్గొన్నారు. **కలికిరి:** మండలంలో మెగా పేరెంట్స్ డే అన్ని ప్రభుత్వ పాఠశాలలో కోలాహలంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంఇఒ కరిముల్లా, రెడ్డివారిపల్లి ఎంపిటిసి గాయత్రి 300 విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు శిరీష, బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయమ్మ పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని టి.కమ్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం బబిత, కో-ఆప్షన్ మెంబర్ కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, పాఠశాల చైర్మన్ నాగేశ్వర్ పాల్గొన్నారు. **వాల్మీకిపురం:** విద్యా ప్రయాణంలో తల్లిదండ్రులు భాగస్వాములుగా ఉండడం వలన విద్య మరింత అభివృద్ధి చెందుతుందని ఎంపిడిఒ మనోహర రాజు అన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో మెగా పేరెంట్స్ మీటింగ్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు శ్రీదేవి, సావిత్రి, ఇఒ రవీంద్ర, ఎస్ఐ చంద్రశేఖర్, ఎస్ఎంసి చైర్‌పర్సన్ రామకృష్ణ, గోవిందు, టిడిపి నాయకులు రాజేంద్రాచారి, బొక్కసం రామకృష్ణ, ఆనంద, కోసూరి చంద్రమౌళి, పివి నారాయణ పాల్గొన్నారు. **కలకడ:** ంండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. స్కూల్ కమిటీ చైర్మన్ రమేష్ నాయుడు, వైస్ చైర్మన్ అక్బర్ అలీ, తహశీల్దార్ ఫణి కుమార్, ఎంపిడిఒ అబ్దుల్ రహీం, ఎంఇఒ మునీంద్ర నాయక్, ప్రిన్సిపల్ మలాం షావలి, ఎంపిటిసి కుమారి, ప్రధానోపాధ్యాయులు మోడెం చెంగల్ రాయుడు, కమిటీ చైర్మన్ హారతి, వైస్ చైర్మన్ వెంకటరమణ, ఉపాధ్యాయులు శివారెడ్డి మహేశ్వరి, నాగమణి నాయక్, రమేష్ కుమార్‌రెడ్డి, గఫార్ ఖాన్, షౌకత్ అలీ, నౌషాద్ బేగం, సైరా బాను, ఝాన్సీ రాణి, కిరణ్ కుమార్ పాల్గొన్నారు. **పీలేరు:** బడిఈడు పిల్లలకు బడిబాట పట్టించి వారికి నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి తెలిపారు. మెగా పేరెంట్, టీచర్స్ మీట్ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు డాక్టర్ నటరాజన్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం "బడి వైపు ఒక అడుగు" అన్న పేరుతో తల్లిదండ్రులను ఉపాధ్యాయులతో కలిపి ఈ ఆత్మీయ సదస్సును నిర్వహించామన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి శశికళ, తహశీల్దారు భీమేశ్వరరావు, ఎంపిడిఒ శివశంకర్, ఎంఇఒలు లోకేశ్వర్ రెడ్డి, పద్మావతమ్మ, ఎస్ఐ బాలకృష్ణ పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** ప్రభుత్వ పాఠశాలలతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం చేశారు. మదనపల్లె పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బసినికొండ హైస్కూల్, వివేకానంద మున్సిపల్ హైస్కూల్ తదితర పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయులు,

కలకడ : ఆదర్శ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశంలో ఉపాధ్యాయులు

విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. **సుండుపల్లి :** స్థానిక ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా రాజంపేట పార్లమెంట్ టిడిపి ఇన్‌ఛార్జి జగన్‌మోహన్‌రాజు హాజరై విద్యార్థులకు అందుతున్న వసతులపై ఆరా తీశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర నాయక్, రెవెన్యూ అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు **గాలివీడు :** విద్యలో ఉన్నత స్థాయికి రావాలంటే ప్రతి ఒక్కరూ వినయ విధేయతలు, క్రమశిక్షణ కలిగిన కల్గి ఉండాలని సర్పంచ్ మిట్టపల్లి లక్ష్మీదేవి పేర్కొన్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ఉపాధ్యాయుల తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి మిట్టపల్లి యదుభుషణ్‌రెడ్డి, ఎంపిడిఒ సి.ఎ. జవహర్‌బాబు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దుర్గేశ్వర రాజు, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోహిదీన్‌బాష, జెవివి మండల అధ్యక్షుడు కానాల శివారెడ్డి, కెజిబివి ఎస్ఒ నీరజ పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** నేటి విద్యార్థులే రేపటి దేశ అత్యుత్తమ పౌరులు అని నిజం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ సుబ్బరాయుడు, ఉపాధ్యాయులు, రమణ, శ్రీనివాసులు, వరప్రసాద్, ఉపాధ్యాయిని ఆదిలక్ష్మి, పాఠశాల కమిటీ చైర్మన్, విద్యార్థులు పాల్గొన్నారు. **రామాపురం :** తల్లిదండ్రులు తమ పిల్లల ప్రోగ్రెస్‌తో పాటు తమ పిల్లల పాఠశాల నిర్వహణపై దృష్టి ఉంచాలని ఎంఇఒ-2 జయచంద్ర అన్నారు. మెగా పేరెంట్స్ టీచర్స్ కమిటీ సమావేశాలు మండలంలోని 63 పాఠశాలల్లో నిర్వహించారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల లక్కిరెడ్డిపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కొండారెడ్డి, ప్రిన్సిపల్ శ్యామల దేవి, ప్రధానోపాధ్యాయులు సుజాతమ్మ పీడీ నరేంద్ర కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

పేరెంట్స్, టీచర్స్ మీట్‌లో ఆకలి కేకలు

- మధ్యాహ్నం 2:45 దాటినా అందని భోజనం
- ఓపిక నశించి వెనుదిరిగిన తల్లిదండ్రులు, విద్యార్థులు

ప్రజాశక్తి-పీలేరు : మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక భోజనాలు సమయానికి రాక, అందక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆకలితో అలమటించాల్సి వచ్చింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ శనివారం అన్ని ప్రభు త్వ విద్యా సంస్థల్లోనూ అట్టహాసంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా సదస్సుకు హాజరైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఆదేశాలున్నాయి. పీలేరు నియోజకవర్గంలో పీలేరు, కలికిరి మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా తిరు పతి జిల్లా, చిన్నగొట్టిగల్లు మండలం, రంగన్నగారిగడ్డ సమీపంలోని ఇస్కాన్ సంస్థ విద్యార్థులకు భోజనం సరఫరా చేస్తోంది. ఇస్కాన్ సంస్థ ద్వారానే మధ్యాహ్న భోజనం సరఫరా చేయాల్సి ఆ తర్వాత భోజనం సమయానికి అందలేదు. మండల పరిధిలోని 76 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు కూడా మధ్యాహ్నం 3 గంటలు దాటినా

భోజనం కోసం ఎదురుచూస్తున్న తల్లిదండ్రులు, విద్యార్థులు

అన్నం అందలేదు. భోజనం కోసం మండల విద్యాశాఖ అధికారులు లోకేశ్వర్ రెడ్డి, పద్మావతమ్మ ఇస్కాన్ సంస్థకు ఎన్నిసార్లు ఫోన్లు చేసిన అటువైపు నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం శోచనీయం. కార్యక్రమానికి ఐదు రోజులు ముందే భోజనం ఏర్పాటు చేస్తామని దాతలు ముందుకు వచ్చినా, అలా చేయకూడదన్న నిబంధనలు ఉండడంతో మండల స్థాయి అధికారులు మిన్న కుండిపోయారు. చివరికి ఇళ్లకు వెనుజురిగి వెళ్లిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మినహా, మిగిలిన వారు ఆలస్యంగా వచ్చిన ఇస్కాన్ భోజనం తినడానికి ఖాళీ ప్లేట్లతో బారులు తీరారు.

ఎంపీ చొరవతోనే కేంద్రీయ విద్యాలయం : వైసిపి

కేంద్ర విద్యాలయం ఏర్పాటు చేసే ప్రాంతంలో వైసిపి నేతలు

ప్రజాశక్తి – మదనపల్లె అర్బన్

రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి కృషి ఫలితంగానే మదనపల్లెకి కేంద్రీయ విద్యాలయం మంజూరైందని వైసిపి నాయకులు పేర్కొన్నారు. శనివారం స్థానిక పుంగనూరు రోడ్డులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయడానికి కేటాయించిన స్థలంలో మదనపల్లి నియోజకవర్గం వైసిపి సమన్వయ కర్త నిస్సార్ అహమ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మనుజా రెడ్డి, మాజీ ఎపిఎండిసి చైర్పర్సన్ షమీమ్ అస్లాం, అన్నమయ్య జిల్లా వక్ఫ్‌బోర్డు మాజీ చైర్మన్ ఎస్.ఎ.కరీముల్లా, వలసపల్లి వైసిపి నేత నాగరాజు రెడ్డిలతో పాటు పలువురు పార్టీ నాయకులు హాజరై ఎంపీ మిథున్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ మదనపల్లిలో కేంద్రీయ విద్యాలయం ఎంపీ కృషి వల్లనే మంజూరైందన్నారు. మదనపల్లిని ఎడ్యుకేషన్ హబ్, మెడికల్ హబ్‌గా మార్చాలనేది ఎంపీ ఆశయమని పేర్కొన్నారు. అందులో భాగంగానే మదనపల్లికి మెడికల్ కాలేజీ మంజూరు చేశారని, కేంద్రీయ విద్యాలయం తీసుకు రావడం, శత సంవత్సరాల చరిత్ర కలిగిన బిటి కళాశాలను యూనివర్సిటీగా మార్చే ప్రయత్నం చేశారని చెప్పారు. కేంద్రీయ విద్యాలయంకు గత ప్రభుత్వమే 613 సర్వే నెంబర్‌లో ఆరు ఎకరాలు స్థలం కేటాయించారని గుర్తు చేశారు. తాత్కాలిక వసతుల కల్పనకు ఎంపీ రూ.50 లక్షలు నిధులు మంజూరు చేశారని, దీనిపై సెంట్రల్ కమిటీ కూడా పరిశీలించి సంత ృప్తి వ్యక్తం చేసిందన్నారు. నియోజకవర్గ ప్రజలు వైసిపి శ్రేణులు తరపన ఎంపీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి మాట్లాడుతూ ఎంపీ మిథున్‌రెడ్డి అవిశ్రాంత కృషి ఫలితంగానే మదనపల్లెకు కేంద్రీయ విద్యాలయం మంజూరు కావడం మదనపల్లె ప్రజల అదృష్టమన్నారు. ఎంపీగా అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సేవలందిస్తున్నారని స్పష్టం చేశారు. మదనపల్లి మున్సిపల్ చైర్పర్సన్ మనుజా కిరణ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎనిమిది కేంద్రీయ విద్యాలయాలు వస్తే అందులో మదనపల్లి కూడా ఉండ టం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను చదువు కోవ డానికి కేంద్రీయ విద్యాలయం ఎంతో దోహదపడుతుందని ఈ అవకాశాన్ని కల్పించిన ఎంపీకి నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు చెప్పారు. మున్సిపాలిటీతోపాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో ఎంపీ చేసిన కృషి ఎనలేనిదన్నారు. మెడికల్ కళాశాలతో పాటు బిటి కళాశాల యూని వర్సిటీ, వాటర్ గ్రిడ్‌తో పాటు చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయన్నారు. వలసపల్లె పంచాయతీకి ప్రతిష్టాపకమైన కేంద్రీయ విద్యాలయం రావడం ఎంతో సంతోషంగా ఉందని నాగరాజు రెడ్డి కొనియాడారు. గతంలో నవో దయ విద్యాలయ మాత్రమే ఉండగా ఇప్పుడు అదనంగా కేంద్రీయ విద్యా లయం తీసుకురావడానికి కృషిచేసిన ఎంపీకి ఋణపడి ఉంటా మన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు దండు కరుణాకర్ రెడ్డి, ఎంపిపి వెలుగు చంద్ర రెడ్డమ్మ, సీనియర్ నాయకులు గుండ్లూరి రఫీ, ఇర్ఫాన్ ఖాన్, నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్ పాల్గొన్నారు.

పెట్రోల్ బంకును ప్రారంభిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

మంత్రిచే పెట్రోల్ బంకు ప్రారంభం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పట్టణం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నూతనంగా నిర్మించిన పెట్రోల్ బంకును శనివారం రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాజంపేట పట్టణ ప్రజలకు అనుకూలమైన ప్రాంతంలో ఎపిఎస్ఆర్‌టిసి వారి ఆధ్వర్యంలో నూతన పెట్రోల్ బంకును ప్రారంభించడం ఎంతో శుభ పరిణామమన్నారు. వాహనదారులకు నాణ్యమైన పెట్రోల్ విక్రయించేందుకు ఎపిఎస్ఆర్‌టిసి వారి ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు ఏర్పాటు చేయడం జరిగిందని వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోయే రోజులలో ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం తరపున అనుకూలమైన ప్రాంతంలో పెట్రోల్ బంక్ లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి- కలకడ : రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన మండలంలో శనివారం చోటుచేసుకుంది. మండలంలోని స్థానిక ఇందిరమ్మ కాలనీ సమీపంలో చిత్తూరు-కర్నూలు జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఇందిరమ్మ కాలనీ వద్ద కలకడ నుండి రాయచోటి వైపు వెళ్తున్న ఆర్ఎంపీ డాక్టర్ చెరపల్లి జనార్ధన్ నాయుడు తన ద్విచక్ర వాహనములు వెళ్తుండగా, వెనక వైపు నుండి మరో ద్విచక్ర వాహనం వేగంగా వచ్చి ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్టు స్థానికులు తెలిపారు.ఈ ప్రమాదంలో డాక్టర్ జనార్ధన్ నాయుడుకు తలకు ముఖానికి సెలక్ట్ గాయాలు కాగా మరో ద్విచక్రవాహంలో వెళుతున్న మహిళ నాగ వేణికి రక్తదానం కావడంతో వారిని పీలేరుకు తరలించి అక్కడ నుండి మెరుగైన వైద్య సేవలకు తిరుపతికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

సిసి రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి- కలకడ : మండలంలోని కదిరాయి చెరువు పంచాయతీ సర్పంచ్ లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె పండుగ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో సిసి రోడ్లు నిర్మించాలని ఉద్దేశంతో కదిరాయిచెరువు గ్రామంలో సిసి రోడ్డు నిర్మిస్తున్నట్లు సర్పంచ్ తెలి పారు. రూ.4లక్షల నిధులతో 100 మీటర్ల సిసి రోడ్డును ఏర్పాటు చేస్తున్నట్లు కాంట్రాక్టర్ విశ్వనాథ శెట్టి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాలను ప్రజలకు తీసుకెళ్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు కమలనాథ, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ లక్ష్మీప్రసన్న

వీఆర్‌ఎ కుమార్తెపై

ప్రేమోన్మాది ఘాతుకం

- ప్రేమించలేదంటూ యువతిపై విచక్షణా రహితంగా దాడి
- బాధితురాలి శరీరంపై 13 కత్తిపోట్లు
- పరారీలో నిందితుడు

తీవ్రంగా గాయపడిన షర్మిల

ప్రజాశక్తి - వేముల : తనను ప్రేమిం చలేదనే కారణంతో ప్రేమోన్మాది యువతిపై హత్యాయత్నానికి ఒడిగ ట్టాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆమెను కత్తితో పొడిచి దాడి చేశాడు. తీవ్రంగా గాయ పడడంతో స్థానికులు చికిత్స నిమి త్తం ప్రభుత్వా స్పత్రికి తరలించారు. ఆమె శరీరంపై 13 కత్తిపోట్లు ఉన్నట్లు వైద్యులు గుర్తించి ప్రయివేట్ ఆస్పత్రిలో చేర్పిం చారు. ఈ సంఘటన మండలంలోని వి.కొత్తపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. బాధి తురాలి తండ్రి కథనం మేరకు.. కొత్తపల్లెకు చెందిన విఆర్ఎ తొలి శాకు భాస్కర్ కుమార్తె షర్మిలపై అదే గ్రామానికి చెందిన కుళాయిప్ప అనే యువకుడు హత్యాయత్నానికి పాల్పడ్డాడు. శనివారం సాయంకాలం యువతి ఇంట్లో ఒంటరిగా ఉండటం గమనించిన కులాయప్ప అనే యువకుడు కత్తి దాడి చేశాడు. ఆమె తప్పించుకొని చుట్టుపక్కల వారి తెలియజేయగా నిందితుడు పరార య్యాడు. తీవ్రంగా గాయపడిన యువతిని స్థానికులు వెంటనే పులివెం దుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. షర్మిల శరీరంపై సుమారు 13 కత్తిపోట్లు ఉన్నాయని వైద్యులు గుర్తించి పులివెందులలోనే మెరుగైన చికిత్స కోసం ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చేయించారు. హత్యాయత్నానికి పాల్పడిన కుళా యిప్ప కొద్ది రోజులుగా షర్మిలను ప్రేమించాలని వేధించేవాడు. ఆమె తిరస్క రించడంతో ప్రేమిం చకపోతే చంపుతానని బెదిరించేవాడని, అప్పటికి అమ్మా యి ఒప్పుకోకపోవడంతో కత్తితో దాడి చేసినట్లు బాధితురాలి తండ్రి తెలిపారు. షర్మిల తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కులాయప్ప ప్రస్తుతం పరారిలో ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

గర్భిణులకు ఐరన్‌తో కూడిన ఆహారం అవసరం : హెచ్ఇ కొండయ్య

ప్రజాశక్తి-పీలేరు : గర్భినులు ఐరన్‌తో కూడిన ఆహారం తీసుకోవడం చాలా అవసరమని హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య తెలిపారు. శనివారం తలుపుల పిహెచ్ సి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ రమేష్ రెడ్డి ఆదేశాల మేరకు పీలేరు మండలం, ఆవులయ్యగారి పల్లె గ్రామంలో గర్భిణులకు ఆరోగ్య సూచనలు, సలహాలు ఇచ్చారు. ఐరన్ అందించే ఆహార పదార్థాలైన బెల్లం, కొబ్బరి, నువ్వులు, తాజా ఆకు, కూర గాయలు, గింజలు, మాంసము, డ్రైఫ్రూట్స్, రోజుకో ఐరన్ మాత్ర, కనీసం ఆరునెలలు మొత్తం180 మాత్రలతో పాటు అదనంగా అంగన్ వాడి కేంద్రంలో అందించే పౌష్టిక ఆహారాన్ని గర్భిణులు తప్పక తీసుకోవాలని పేర్కొన్నారు. తద్వారా గర్భిణుల్లో తగినంత రక్తం వృద్ధి చెంది, పుట్టబోయే శిశువు శారీరక, మానసిక, భాష, సాంఘికాభివృద్ధి శిశువు వృద్ధికి తోడ్పడతాయని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఎఎన్ఎం కృష్ణమ్మ, సిహెచ్ఒ లావణ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.